ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది 05.02.2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఎస్సీ ఉప కులాల వర్గీకరణకు చట్టబద్దత కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు మంత్రి దామోదర రాజనర్సింహ చెప్పారు.

2. రాష్ట్రంలోని ఆసిఫాబాద్ , భూపాలపల్లి, భద్రాద్రీ కొత్తగూడెం జిల్లాలను విద్యా పరంగా వెనకబడిన ప్రాంతాలుగా కేంద్రం గుర్తించింది.

3. దివ్యాంగ అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు స్క్రైబ్ లను నియమించుకోవచ్చని, అందుకు తగు ఏర్పాట్లు చేయాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది.

4. అటవీ విస్తీర్ణాన్ని కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది.

**వర్గీకరణ –దామెదర రాజనర్సింహ్**

ఎస్సీ ఉప కులాల వర్గీకరణపై భవిష్యత్ లో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చట్టబద్దత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు మంత్రి దామోదర

రాజనర్సింహ్ హామీ ఇచ్చారు. వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వ చొరవకు కృతజ్ఞతలు తెలుపుతూ సంగారెడ్డి జిల్లాకు చెందిన శాసన సభ్యులు పలువురు నాయకులు ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డిని సత్కరించారు. ఇది సంపూర్ణంగా అమలయ్యేలా త్వరలో చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చెప్పినట్లు దామోదర రాజనర్సింహ్ తెలిపారు.

**పీటీసీ/సంగారెడ్డి**

**రాజ్యసభ పార్లమెంట్**

తెలంగాణలోని ఆసిఫాబాద్, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలను విద్యా రంగానికి సంబంధించి వెనకబడిన ప్రాంతాలుగా గుర్తించినట్లు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి వెల్లడించారు. విద్యా పరంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ఖమ్మం ఎంపీ ఆర్. రఘురామరెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. కాగా విభజన హామీల అమలుకి ఇంకాఎంత సమయం పడుతుందని రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి ప్రశ్నించారు. పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన హామీలు నెరవేరకపోవడం శోచనీయమని ఆమె వ్యాఖ్యానించారు.

**డెస్క్**

**దివ్యాంగులు**

దివ్యాంగ అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు స్క్రైబ్ లను నియమించుకోవచ్చని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

స్క్రైబ్ లను నియమించుకునే అభ్యర్థులు వైకల్యం కలిగి ఉన్నట్లు సంబంధిత అధికారుల నుంచి ధృవీకరణ పత్రాలను సమర్పించవలసి ఉంటుందని పేర్కొంది. ప్రస్తుతం 40 శాతం వైకల్యం కలవారికి ఈ వెసులుబాటు ఉండగా అంతకన్నా తక్కువ వైకల్యం కలవారు కూడా స్క్రైబ్ లను నియమించుకోవచ్చని జస్టిస్ జె.బి. పార్దీవాలా జస్టిస్ ఆర్. మహాదేవన్ తో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు వీలుగా పోర్టల్ ఏర్పాటు చేయాలని కూడా సుప్రీంకోర్టు కేంద్రానికి సూచించింది.

**డెస్క్**

**<u>ప్రధాని-ప్రయాగ్ రాజ్</u>**

ప్రధాన మంత్రి  నరేంద్రమోదీ ప్రయాగ్ రాజ్   మహాకుంభమేళాలో  త్రివేణి సంగమం వద్ద ఈ ఉదయం పుణ్యస్నానం ఆచరించారు     .  హెలికాప్టర్ లో ప్రయాగ్ రాజ్ చేరుకున్న ప్రధానమంత్రికి  ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్  స్వాగతం పలికారు. అనతరం ఇరువురు పడవలో గంగ , యుమున, సరస్వతి త్రివేణి సంగం వద్దకు చేరారు  .  పుణ్యస్నానం అనంతరం ప్రధానమంత్రి    గంగామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.  సాధుసంతులతో  సమావేశమయ్యారు.

ఎన్ఎస్డీ/డెస్క్

**<u>మేడారం</u>**

మేడారం సమ్మక్క-సారలమ్మల మినీ జాతర ఈరోజు గుడిమెలిగే          పండుగతో ప్రారంభమవుతుంది. ఈనెల   12న జరిగే    మండెమెలిగే   పండుగ వరకు నిత్యం

ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.  ఆ రోజు భక్తులు భారీ సంఖ్యలో హాజరవుతారని ఆలయ నిర్వాహకులు తెలిపారు.
డెస్క్

**<u>బేటీ బచావో - బేటీ పడావో</u>**

హైద్రాబాద్ జిల్లాలో బాల్య వివాహాలు అరికట్టడం  పై, గర్భిణిలకు పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్నారు.  బేటి బచావో - బేటీ పడావో కార్యక్రమం పదేళ్లు పూర్తి అయిన సందర్భంగా అమలవుతున్న కార్యక్రమాలపై జిల్లా మహిళా శక్తి కేంద్ర అధికారి కె. లక్ష్మీ తేజస్విని ఆకాశవాణితో మాట్లాడుతూ...

**<u>సౌండ్ బైట్</u> ...** లక్ష్మీ తేజస్విని

పిటిసి, హైదరాబాద్

**<u>ఎల్బీనగర్ -కార్మికుల మృతి</u>**

హైదరాబాద్ ఎల్బీ నగర్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఈ  ఉదయం  ఒక హోటల్  గోడ కూలిన దుర్ఘటనలో  ముగ్గురు కార్మికులు మరణించారు . సెల్లార్ తవ్వుతుండగా మట్టి దిబ్బలు మీద పడి ఊపిరాడక పోవడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన మరొకరిని ఆసుపత్రికి తరలించారు. మృతులను బిహార్ రాష్ట్రానికి  చెందిన వారిగా గుర్తించారు.
పీటీసీ ....హైదరాబాద్

**సీఎం...సంతాపం**

ప్రపంచ ఇస్మాయిలీ ముస్లింల ఆధ్యాత్మిక గురువు, పద్మవిభూషణ్ గ్రహీత ఆగాఖాన్ మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. ఆగాఖాన్ నెట్ వర్క్ ద్వారా వివిధ దేశాల్లో ఆస్పత్రులు , విద్యా, సాంస్కృతిక సంస్థలను నెలకొల్పి విశిష్ట సేవలు అందిస్తూ సామాజికవేత్తగా ,మానవతావాదిగా ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందారని నివాళులు అర్పించారు.
ప్రెస్ నోట్

**రేవంత్..బెంగళూరు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు బెంగళూరు వెళుతున్నారు . విశ్వవిద్యాయాలకు స్వయం ప్రతిపత్తి విషయంలో యూజీసీ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుందని ఆరోపిస్తూ బీజేపీయేతర పక్షాల పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం బెంగళూరులో ఏర్పాటవుతోంది . ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటయ్యే ఈ నిరసన కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రిలతో కలిసి రేవంత్ రెడ్డి పాల్గొంటారు.

పీటీసీ....హైదరాబాద్/డెస్క్

**ఎంపీటీసీలు**

రాష్ట్రంలో 5 వేల 810 మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు ఉన్నట్లు పంచాయతీ రాజ్ శాఖ నిర్ధారించింది. ఆ వివరాలను ఎన్నికల సంఘానికి

నివేదించింది.గతంలో వీటి సంఖ్య     5  వేల  857  ఉండగా,  విలీన గ్రామాల తొలగింపు, కొత్త  స్థానాల గుర్తింపు తరువాత వాటి సంఖ్య  47 కి తగ్గింది. స్థానిక సంస్థలకు ఎన్నికల నిర్వహణకు సన్నాహాల్లో భాగంగా  రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ వివరాలను కోరింది.

డెస్క్

.........

**<u>అడవులు</u>**

అటవీ విస్తర్ణాన్ని  కాపాండేందుకు చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు కేంద్ర  , రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది  . అడవీ  విస్తీర్ణం తగ్గించేందుకు  ఎలాంటి చర్యలు తీసుకోరాదని, ఒకవేళ  అటవీ భూములను  అనివార్యంగా  ఇతర అవసరాలకు బదలాయిస్తే,   ప్రత్యామ్నాయంగా   మరోచోట అటవీ పెంపకం చేపట్టాలని ఆదేశించింది. కేంద్ర  ప్రభుత్వం  జారీ చేసిన  2023  వనసంరక్షణ, సంవర్ధన నిబంధనలు- కారణంగా వేలాది ఎకరాలను  అటవీ చట్టం నుంచి తప్పించారంటూ దాఖలైన పిటిషన్ పై సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది.

డెస్క్

**<u>తీన్మార్ మల్లన్న</u>**

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ చింతపండు నవీన్    – తీన్మార్ మల్లన్న రెడ్డి సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ ఆ సామాజిక వర్గ నేతలు రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేశారు. గత నెల 28న వరంగల్ లో జరిగిన బీసీ సభలో

దూషించిన ఆయనపై తక్షణం చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరారు. ఈ విషయమై మల్లన్న క్షమాపణ చేప్పాలని కూడా రెడ్డి సంఘం రాష్ట్ర కన్వీనర్ బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

**పీటీసీ, హైదరాబాద్**

**<u>లింగ నిర్ధారణ</u>**

నిబంధనలకు విరుద్దంగా లింగ నిర్ధారణ చేస్తున్న స్కానింగ్ కేంద్రాలను గుర్తించి , చట్ట పరమైన చర్యలు తీసుకుం టామని కామారెడ్డి జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ పి.చంద్రశేఖర్ చెప్పారు. స్కానింగ్ కేంద్రాలన్నీ జిల్లా అథారిటీలో నమోదు చేసుకునేలా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. నిన్న గర్భస్త పిండ లింగ నిర్ధారణ పరీక్ష చట్టం జిల్లా సలహా కమిటీ సమావేశం లో ఆయన మాట్లాడారు.

**పీటీసీ, కామారెడ్డి**

**<u>సింగరేణి</u>**

సింగరేణిలో బెల్లంపల్లి ఏరియాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సాధించిన అదనపు ఉత్పత్తికి కార్మికులకు ప్రత్యేక బహుమతులు అందజేయనున్నట్లు సింగరేణి బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. బెల్లంపల్లి ఏరియాలో ఈ ఏడాది నిర్దేశించిన 37.50 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం పూర్తి కావచ్చిందని, అంతకుమించి జరిగే ఉత్పత్తికి ప్రత్యేక బహుమతులు అందచేస్తాని చెప్పారు .

ఆసిఫాబాద్ జిల్లా , రెబ్బెన  మండలం, కైరిగూడ ఓపెన్ కాస్ట్ గనులలో పర్యటించి కార్మికులతో మాట్లాడారు.

పీటీసీ...ఆసిఫాబాద్

## స్కాలర్ షిప్ కామారెడ్డి

కామారెడ్డి జిల్లాలో ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ రిజిస్ట్రేషన్‌ల లక్ష్యాన్ని వారం రోజులలో పూర్తి చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్ని కళాశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. 2019-20 నుంచి ఇప్పటివరకు అపరిష్కృతంగా ఉన్న దరఖాస్తులను పరిష్కరించి , షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో అందజేయాలని  నిన్న జరిగిన సమీక్ష సమావేశంలో ఆదేశించారు.

**పీటీసీ, కామారెడ్డి**

## ఎమ్మెల్సీ ఎన్నికలు

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గం ఎన్నికల నిర్వహణపై యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని 17 మండలాల్లోని 17 పోలింగ్ కేంద్రాలకు 6 రూట్ల ద్వారా బ్యాలెట్ బాక్సులు పంపేలా చర్యలు చేపట్టాలని ఆయన నోడల్ అధికారులను ఆదేశిలిచ్చా. జిల్లాలో మొత్తం 885 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉంది.

**పీటీసీ, యాదాద్రి భువనగిరి**

**<u>ఎమ్మెల్సీ- నిర్మల్</u>**

నిర్మల్ జిల్లాలో పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నిలకు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ నిన్న అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో మొత్తం 16 వేల 809 మంది పట్టభద్ర ఎమ్మెల్సీ ఓటర్లు, 1944 మంది ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 31 పోలింగ్ కేంద్రాలలో తమ ఓటు హక్కును వినియోగించు కోవలసి ఉందని తెలిపారు . ఇలా ఉండగా , నిర్మల్ జిల్లాకు చెందిన గల్ఫ్ బాధితులకు సహాయం అందించేందుకు 93984 21883 నంబర్ తో హెల్ప్ లైన్ ఏర్పాటు చేశారు. అవపరార్థులు ఈ నంబర్ కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు.

పీటీసీ, నిర్మల్